## తలమంచి గిరీష్ ఆధ్వర్యంలో వినాయకుడి కళ్యాణం

పెనగలూరు, సెప్టంబర్13, ప్రభాతవవార్త :

మండల కేంద్రంలోని పి కొత్తపల్లిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆ వేడుకల్లో భాగంగా విగ్నేశ్వరునికి పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు కాగా శుక్రవారం అదే గ్రామానికి చెందిన తలమంచి గిరీష్ రెడ్డి స్వామి వారికి ఘనంగా కళ్యాణం చేయించారు. ఈ సందర్బంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల నుండి అనేక మంది తరలి వచ్చి స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా వీక్షించారు. అంతే గాకుండా వచ్చిన భక్తులకు, ప్రజలకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.



# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 14 సెప్టెంబర్ 2024

## మొదటి సారి కృష్ణా జలాలతో నిండిన గండికోట

- ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

- మంత్రి మండిపల్లి

రాయచోటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

ఈ ఏడాది రాయలసీమలో వర్షపాతం తక్కువ ఉన్నప్పటికీ ఎగువ కృష్ణ పరివాహక ప్రాంతం నుంచి భారీగా శ్రీశైలం రిజర్వాయరు నుంచి ప్రవాహం వచ్చినందునా 200 కి.మీ దూరంలో ఉన్న గండికోట రిజర్వాయర్‌కు వరద నీటిని తీసుకొచ్చి 25.5 టీఎంసీలతో నింపడం జరిగిందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సూచన ప్రకారం కెనాల్‌లో ఉన్న పూడిక పనులు, గేట్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న 150 చెరువులను కూడా నీటితో నింపడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించడం జరుగుతుందన్నారు.



# తెలుసుకోవాలనే తపన అలవరచుకోవాలి

- కష్టానికి ప్రత్యామ్నాయం లేదు - ఇంజనీరింగ్... మెడిసిన్... కంటే డిగ్రీ ఏమాత్రం తక్కువ కాదు..... - పాలకుల్లో మెజార్టీ అభ్యర్థులు డిగ్రీవారే.... - ఆర్ట్స్ కళాశాల 75ఏళ్ల ప్లాటినం జూబ్లీ ఉత్సవాల్లో కలెక్టర్ శివశంకర్ లోతేటి









కడప, సెప్టంబర్13, ప్రభాతవవార్త :

తెలుసుకోవాలనే తపన కలిగి మానుతున్న కాలమాన పరిస్థితులకు తగ్గట్టు తనను తాను మార్చుకోవడానికి సిద్దంగా ఉన్న వారు జీవితంలో రాణిస్తారని కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఉద్బోదించారు. కడప గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా ప్లాటినం జూబ్లి ఉత్స వాలకు గుర్తుగా కళాశాల ద్వారం వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి ఆవిష్కరించారు. ప్రధానాచార్యులు డా. జి. రవీంద్రనాద్ అధ్యక్షత వహించిన సభను జ్యోతి ప్రజ్వలన చేసి వారు ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మనం ఏ స్తాయిలో ఉన్నా మూలాలు మరిచిపోకూడదనే విషయాన్ని ఈ కళాశాల అలుమ్ని గుర్తుచేస్తోందన్నారు. కళాశాల లోగోలోని ల్యాగ్‌లైన్ 'విద్యయు అవృత వర్షితే' అనే మాటలు ఆకట్టు కున్నాయని విద్యద్వారానే మనం ఏదైనా సాధించగలమని వ్యి అమృతం లాంటిదన్నారు. ప్రస్తుతం అందరూ ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల్లో చేరిపోతున్నారు మేము మాత్రమే డిగ్రీ చదువుతున్నామని మిమ్మల్ని మీరు తగ్గించుకోవద్దని ఇవాళ ముఖ్యమంత్రి వద్ద కార్యదర్శిగా ఉన్న ఐఏయస్ ఆఫీసర్ డిగ్రీ చదివిన వారేనన్నారు. ఎంతో మంది ఐఏయస్లు, ఐపీయస్లు డిగ్రీతో వచ్చిన వరేనని గుర్తు చేశారు. చదువుతున్న సబ్జెక్టుల్లె ఎంత స్థాయిలో అవగాహన పెంచుకుంటున్నాం, ఇది రేపటి పోటీ పరీక్షల్లో మనం రాణించే స్థాయిలో ఉందా లేదా అని సమీక్షించుకోవాలన్నారు. తెలుసుకోవాలనే తపన ఉండాలన్నారు. సృజనాత్మక ఆలోచనలు, లోతైన జ్ఞానం ఉన్నవారు గోప్ప స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ సందర్బంగా విధ్యార్ధి టీచరు మద్య ఉన్న ఆదర్శనీయమైన సంబంధాన్ని గుర్తు చేస్తూ 'కటోపనిషత్తు' లోని స్వామిదత్తుడు ఆయన కుమారుడు నచికేతుడు గురించి వివరించారు. యువత ఎప్పుడూ ఒక పని పూర్తవ్వగానే ఇంకోపనిలోనికి ప్రవేశించడం థామస్ అల్వా ఎడిషన్ బల్బ్ కనుగోనే ప్రయోగంలో 3వేల ప్రయత్నాలు తప్పినా మళ్లీ ప్రయత్నించి విజేతగా నిలవడం యువత గుర్తించి పట్టుదల తత్వం అలవర్చు కోవాలన్నారు. ధర్మరాజు జీవితంలో ఆదర్శమైన సంగతులను సభ దృష్టికి తెస్తూ అత్యంత వేగంగా ప్రయాణించే మనసుకు కళ్లెం చేసి మీరు చెప్పినట్లు వినేలా చేసుకోవాలని సూచించారు. మరీ ముఖ్యంగా విలువలతో జీవించడం అలవాటుగా చేసుకోవాలన్నారు. నేటి పరిస్థితుల్లో ఒకే అంశం పై సమగ్ర అవగాహన ఉన్నా జీవితంలో రాణించవచ్చన్నారు. ఈ కళాశాల పేరుగు బట్టి బాలురు మాత్రమే ఇక్కడ చదువుతున్నారనే అర్థం వస్తోందని అయితే బాలురు, బాలికలు ఇద్దరు చదువుకుంటున్నారని గుర్తు చేస్తూ గవర్నవమెంట్ డిగ్రీ కళాశాల గా మార్చుతామని సూచనాప్రాయంగా తెలిపారు. కళాశాల పూర్వ విధ్యార్థులు తాము చదివిన కళాశాల అభివృద్ధి కి కృషి చేయడం ప్రశంసనీయమని వారందరిని అభినందించారు. కళాశాల అలుమ్ని. ప్యాట్రన్ కడప శాసన సభ్యులు మాధవి రెడ్డి మాట్లాడుతూ 1992వ సంవత్సరంలో ఇక్కడ ఇంటర్ మిడియట్ చదివానని ఇక్కడి జ్ఞాపకాలు నిత్యం నాతో ఉన్నాయన్నారు. ఆ నాడు ర్యాగింగ్ చేసిన విద్యార్థిపై చర్య తీసుకోనేలా మొండికేశానని వారం రోజులు సెలవు ఇవ్వని పరిస్థితి కళాశాలకు వచ్చిందన్నారు. సమాజ వ్యతిరేక వవిధానాలు అవలంభించే వారిపై తిరుగుబాటు చేసే నైజం ఆరోజుల్లోనే నాలో మొదలైందన్నారు, విద్యార్థి దశలో విజేతగా ఉంటామా లేదా అనేది ముఖ్యం కాదని ప్రయత్నం ముఖ్యమని అదే విజయతీరాలను చేరుస్తుందని విధ్యార్థులకు ఉద్బోదించారు. రాజకీయాలు దర్టీగా మారుతున్నాయని చెప్పడానికి ఎన్నికల ముందు నా కుటుంభాన్ని మానసిక క్షోభకు గుర్తుకు తెచ్చారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. విద్యారంగా అభివృద్ధి కోసం వందకు రెండు వందలు శాతం పని చేశానన్నారు. యువత పెడద్రోవ పెట్టేందుకు ఏవైతే మార్గాలున్నాయో అవన్నీ బ్రేక్ చేసి సమాజానికి వినియెగమయ్యో పైపుణ్యాలు గల యువతను తయారు చేసేందుకు అవసరమైన విధానాలు అమలు చేస్తామన్నారు. 75 ఏళ్ళ ఉత్సవాల నిర్వహణలో భాగస్వామ్యులైన ప్రతి ఒకరూ అభినందనీయులని కితాబిచ్చారు. కళాశాల ప్రధానచార్యులు డా.జి.రవీంద్రనాథ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1978 లో ఏర్పాటైన ఆర్ట్స్ కళాశాల నేటి వరకు ఎదిగిన క్రమాన్ని వివరించారు. రాష్ట్రంలో 170 డిగ్రీ కళాశాలలో జాతీయ స్థాయి సంస్థలిచ్చే ర్యాంకుల్లోనూ, ఐఎయస్, ఇపీయస్, ఐఫ్‌యస్ జడ్జీఉ, ఎందరో అధికారులను ప్రజాప్రతినిధులను అందించి మేటిగా తమ కళాశాల మిగిలిందన్నారు.

మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో తెలుగు బాషా ప్రాశస్త్యం పై అవదాని సాహిత్యంలో సొగసులు అనే అంశం పై ప్రముఖ అవదాని నరాల రామారెడ్డి ప్రసంగించారు. సాయంత్రం భారత కళాక్షేత్రం ఆధ్వర్యంలో శ్రీ పద్మ శ్రీనివాసం నృత్యరూపకం ఆకట్టుకొంది సిల్వర్ జూబ్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య రాజేశేఖర్ రెడ్డి, లయన్ చిన్నపరెడ్డి, అలుమ్ని పూర్వ విద్యార్థులు శాంతి స్వరూప్, బట్నాగర్ అవార్డు ఆచార్య బిఎల్ ప్రకాశరావు మాజీ వీసి ఆచార్య రహమతుల్లా, ఆచార్య చిన్న పరెడ్డి, విశ్వసాయి జూనియర్ కళాశాల చైర్మెన్ డా.యన్ సత్య నారాయణ, సి రామచంద్రన్, కందుల విద్యాసంస్థల అధిపతి కందుల రాజేశ్వరి, సజ్జల జనార్థన్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. కళాశాల ఆలుమ్ని కార్యదర్శి కె.శివరాం, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఆలుమ్ని ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానసిక వైకల్యం జయించిన కామిశెట్టి వెంకట్ ప్రతిభ దివ్యాంగులకు స్ఫూర్తిదాయకం



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

మానసిక వైకల్యం జయించిన కామిశెట్టి వెంకట్ ప్రతిభ దివ్యాంగులకు స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. శుక్రవారం వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ వార్శికోత్సవం వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుకతోనే దివ్యాంగులుగా పుట్టి తల్లిదండ్రుల కృషితో మానసిక వైకల్యాన్ని జయించి తన ప్రతిభా పాటవాలతో అనేక అవార్డులు, రివార్డులు పొందడం అభినందనీయం అన్నారు. వెంకట్ ప్రతిభ పాటవాలను తెలుసుకొని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వెంకట్ తల్లి విశాలాక్షి మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులు ఎంతోమంది ప్రతిభను కలిగి ఉన్నారని, అలాంటి వారిని ప్రభుత్వపరంగా ప్రోత్సహించాలని ఆమె కొరగా స్పందించిన కలెక్టర్ దివ్యాంగుల ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించి నిర్వహించేందుకు వెంకట్ ఫౌండేషన్‌కు అప్పగిస్తామని తెలిపారు. జిల్లాలోని భవిత కేంద్రాలలో పిల్లలకు కామిశెట్టి వెంకట్ తల్లి విశాలాక్షి ద్వారా శిక్షణ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా వారికి రావలసిన ప్రతి సంక్షేమం వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ కామిశెట్టి వెంకట్ తనకు పది సంవత్సరాలుగా తెలుసని ఇంతటి కదుపాటవాలు వెంకట్ ప్రదర్శించడం వెనుక తన తల్లిదండ్రుల కృషి అభినందనీయం అన్నారు. తన ప్రతిభ పాటవాలతో రాష్ట్రపతి అవార్డును అందుకున్నారన్నారు. ఇటివలే ప్రధానమంత్రిని కలిసి ఆయన ఆశీస్సులు అందుకోవడం ప్రశంసనీయం అన్నారు. ఇలాంటి దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా మేలు జరిగేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని భవిత కేంద్రాల నుండి దివ్యాంగుల పిల్లలు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పధకం వరం



రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

3వేల 437కోట్ల రూపాయలతో అమలు చేయనున్న ఆయుష్మాన్ భారత్ పథకం వృధ్ధులకు వైద్యం అందించాలనే కేంద్రం నిర్ణయం అభినందనీయం అని బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. 70ఏళ్ల వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత వైద్యం, 4.5కోట్ల కుటుంబాల్లో 6 కోట్ల సీనియర్ సిటిజన్లకు లబ్ధి. ఆయుష్మాన్ భారత్ కింద రూ.5లక్షల వరకు సాయం, ఈ సంధర్భంగా నరేంద్ర మోడి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కింద 5లక్షల రూపాయలు ఆరోగ్య భద్రత ఉందన్నారు. దానికి అదనంగా ఇది 70సంవత్సరాల పైబడిన వారికి చేయడం ఎంతోమందికి ఇది ఉపయోగకరమైన నిర్ణయమని అన్నారు.

## విజయవంతంగా ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

చిట్వేలి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో అండర్-17, 14 విభాగంలో రెండు రోజుల పాటు చిట్వేలి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ క్రీడల్లో అండర్-17 విభాగంలో వాలీబాల్‌కు 12 మంది, కవడ్డీకి 14 మంది, ఖోఖోకు 24 మంది బాల బాలికలు ఎంపికయ్యారన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో వంద, 200 మీటర్ల పరుగు పందెంలో ఒక్కో విభాగం నుంచి 8 మంది, లాంగ్‌జంప్‌కు 8, హైజంప్‌లో 8, షాట్‌పుట్ 8, చదరంగంలో 4, షటిల్ బ్యాడ్మింటన్‌లో 8 మంది బాల బాలికలు నియోజకవర్గం పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, మండల క్రీడా కోఆర్డినేటర్ షబ్బీర్ అహ్మద్‌లు తెలిపారు.

## ఈనెల 17 నుంచి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

రాయచోటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



జిల్లాలో ఈనెల 17 నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా పేరుతో వివిధ విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా శ్రీధర్ చామకూరి డివిజన్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపుకార్యాలయం నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులు, మునిసిపల్ అధికారులు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జేసీ ఆదర్శ రాజేంద్రన్, డీఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా అధికారులు హాజరయ్యారు. 15 రోజుల పాటు జరగనున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను సమన్వయంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా, డీఆర్డీఏ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ, జిల్లా పరిషత్ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డివిజన్,మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం, వ్యక్తి అరెస్ట్

దువ్వూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామానికి చెందిన దత్తులూరు చాపల దస్తగిరి అనే వ్యక్తి అక్రమంగా గంజాయి అమ్ముతుండగా మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, ఎస్ఐ వినోద్‌కుమార్‌లు దాడులు జరిపి అతన్ని అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..గత కొద్దికాలంగా దస్తగిరి చల్లబసాయిపల్లె వద్ద గల తెలుగుగంగ రిజర్వాయర్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ, ఎస్ఐలు కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దస్తగిరి వద్ద నుంచి 1450 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ 10వేలు ఉంటుందని సీఐ శివశంకర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మారుమూల గ్రామాల రైతులకు అనుభవ పట్టాలు ఇవ్వాలి


రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

మండలంలోని మారుమూల గ్రామాలైన బగ్గిడిపల్లి, చింతలకోన, నూతివారిపల్లి గ్రామాల్లో ప్రసుత్తం సాగు చేసుకుంటున్న భూములకు అనుభవ పట్టాలు ఇవ్వాలని అధికారులకు రైతులు విజ్ఞప్తి చేశారు. ఆ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నేత సుగవాసి బాలసుబ్రమణ్యం ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించారు. రైతులు తమ బోరులు వినిపించారు. వారి సమస్యలు పరిష్కరించాలని బాలసుబ్రమణ్యం తాసిల్దార్ మహబూబ్ చాంద్, ఫారెస్ట్ అధికారి నారాయణకు సూచించారు. సర్వే నెంబర్ 707లో తాము దశాబ్దాలుగా సాగు చేస్తున్నామని వారు తాసిల్దార్‌కు వివరించారు.

## అంగరంగ వైభవంగా గణపతి ఉత్సవ కార్యక్రమాలు

చాపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

వినాయక చవితి సంధర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద ఉత్సవాల సంధర్భంగా ప్రత్యేక పూజలు, అలంకరణలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో వివిధ రూపాలలో కొలువైన గణేష్ విగ్రహాలు మండలంలోని సీతాఆరంపురం గ్రామంతో పాటు, అన్నవరం గ్రామాల వద్ద నదిలో నిమజ్జనం చేశారు. మండలంలోని చియ్యపాడు గ్రామం నందు గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సౌండ్ సిస్టం ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. గురువు చలపతి కోలాట బృందం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వినుల విందుగా కొనసాగాయి. నిమజ్జన కార్యక్రమానికి తరలివెల్లే మందు భక్తులు పెద్దఎత్తున రంగులు చల్లుకుంటూ బాణసంచాలతో, లడ్డు వేలం పాటలో పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాలలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## ఉద్యమ సూర్యుడికి అస్తమయం లేదు

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



ఉద్యమ సూర్యుడు అయిన సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి అస్తమయం లేదని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి అతిధి గృహం వద్ద సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా సీపీఎం జిల్లా కమిటి సభ్యులు చిట్వేల్ రవికుమార్, నంద్యాల శంకరమ్మ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్‌లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వామపక్ష భావాలు కలిగి అలుపెరగని ఉద్యమాలు చేసి ప్రజల హృదయాలలో చెదరని ముద్ర వేసుకున్న మహనీయుడు సీతారం ఏచూరి అని కొనిఆడారు. ఆయన బ్రతికున్నంత కాలం తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేయడంతో పాటు తన మరణాన్ని కూడ సమాజ పరం చేశారని, తన భౌతిక కాయాన్ని ఇండియా మెడికల్ సైన్సెస్ న్యూ ఢిల్లీ ఆసుపత్రి వైద్య విధ్యార్థుల విజ్ఞాణ పరీక్షల కోసం అవయద దానం చేసిన త్యాగశీలి అని పేర్కొన్నారు. ఆయన అన్ని వర్గాల ప్రాంతాల ప్రజలకు ఆదర్శణీయుడని అన్నారు. ఆయనొక విప్లవ కెరటం అని కొనిఆడారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఈ సీతారం ఏచూరి మృతి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు అని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన వేసిన బాటలో నడిచి, ఆయన కలలుగన్న సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శివరామకృష్ణ దేవరా, సీఐటీయూ నాయకులు రమణ, ప్రసాద్, ఓబయ్య, రాముడు, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంధమహోత్సవం

సిద్దవటం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం, ఎగువపేట, పత్తుమియా మస్జీద్ వద్ద ఆసార్-ఎ-షరీఫ్ ఉరుసు మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి గంధమహోత్సవాన్ని పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గంధమహోత్సవం ఆసార్-ఎ-షరీఫ్‌లో తయారు చేసి దర్గాలో అర్పించి ఫాతెహా నిర్వహించారు. గంధ మహోత్సవంలో సిద్దవటం తహసీల్దార్ మురాషావలీ పాల్గొన్నారు. మిలాద్ ఉన్‌నబీ ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా అసార్ ఏ షరీఫ్ మహోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శనివారం తెల్లవారుజామునుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలను భక్తుల ముందు ప్రదర్శిస్తారు. మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలను తిలకించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు కూడా వచ్చి తిలకిస్తుంటారు. ఈ సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఒంటిమిట్ట సీఐ కృష్ణంరాజు నాయక్ ఆధ్వర్యంలో సిద్దవటం ఎస్సై చిరంజీవి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

దువ్వూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా చూడాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాలను, రికార్డులను, కాన్పుల గదిని పరిశీలించారు. అలాగే రక్త పరీక్షలు జరిగే ల్యాబ్ నందు రక్త పరీక్షలు ఏ విధంగా జరగుతున్నాయి వాటి ఫలితాలపై చర్చించారు. ప్రతి శుక్రవారం పరిశుభ్రత వారోత్సవాలు పాటించాలన్నారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల గ్రామీణ ప్రజలకు అవగాహణ కల్పించి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సురేష్‌బాబ, వికసిత, వైద్య సిబ్బంది నిత్య పూజయ్య, విజయకుమారి, రాజగోపాల్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యత గల మందులు విక్రయించాలి

**దువ్వూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



మండలంలోని క్రిమి సంహారక మందులు విక్రయించే దుకాణా దారులు రైతులకు నాణ్యత గల మందులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక రైతుభరోసా కేంద్రం నందు పురుగుమందులతో డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు మందులు విక్రయించే సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. పురుగుమందు డబ్బాలపైతయారు తేది, ముగింపు తేది ఉండాలని అలా లేకపోత్యే చర్యలు తీసుకుంటామన్నారు. కాలం చెల్లిన మందులను విక్రయించరాదన్నారు. లైసెన్స్‌లో గల మందులనే విక్రయించాలని ఇతర పురుగు మందులు ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ మొదలైనందును విజిలెన్స్‌అధికారులచే దాడులు నిర్వహించే అవకాశం ఉందన్నారు. అందువల్ల పురుగు మందుల దుకాణాదారులు వ్యవసాయ శాఖ నిబంధనల మేరకు మందులు విక్రయించాలన్నారు. అనంతరం పంట కోత ప్రయోగాలపై వ్యవసాయ సహాయ సిబ్బందికి అవగాహణ కల్పించారు. ఈ సమావేశంలో ఏఎస్‌ఏ ప్రమీళ మాట్లాడుతూ పంట కోతప్రయెగాలకు ప్రతి రెవెన్యూ గ్రామ పొలాల్లో వ్యవసాయ క్షేత్రాలను ఎంపిక చేస్తామని అక్కడ పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తామన్నారు. వాటిపై పూర్తిగా అవగాహణ కలిగిఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రవేశాలకు గడువు పెంపు

**రాయచోటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పది, ఇంటర్ కోర్సులలో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము లేకుండా ఈ నెల 15 వరకు ఉందని రూ.200 అపరాధ రుసుముతో 25 వరకు అవకాశం ఉందన్నారు. ఓపెన్ స్కూలు స్టడీ సెంటర్లు ఉన్నాయని వాటి ద్వారా దరఖాస్తు చేసుకొని విద్యార్హత పొందాలని జిల్లా ఓపెన్ స్కూలు కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాజు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఏపీఓపెన్‌స్కూల్,ఏపీ.గో.ఇన్ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఒక రోజు కార్యశాల

**రాయచోటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా రాయచోటిలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయశాఖాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని అలాగే క్షేత్ర పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్, డీపీఎం ప్రవీన్‌కుమార్ జిల్లాలోని అందరు మండల వ్యవసాయాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయంపై ఒక రోజు కార్యశాలను నిర్వహించి సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రా నాయక్, డీపీఎం ప్రవీణ్‌కుమార్, జిల్లాలోని ఏడీఏలు మండల వ్యవసాయాధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం ఆస్తులను కాజేయాలని వక్ఫ్ సవరణ బిల్లు

**రాయచోటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సహారా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిన్నటి దినం నుంచి ఠానా సర్కిల్ వద్ద ఉన్న జామియా మసీదు ఎదురుగా టెంట్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజల ద్వారా ఆగస్టు 8వ తేదిన కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ క్యూఆర్ ఆర్ కోడ్ ఏర్పాటు చేసి ద్వానా ద్వారా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఫిర్యాదులు అందిస్తున్న విషయం తెలిసిందే. వారు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. చట్ట సవరణ ద్వారా వక్ఫ్ ఆసఉ్తలను కార్పొరేట్ సంస్థలకు కకేటాయించి ముస్లిం ఆస్తులను అన్యాక్రాంతం చేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వారు ఆరోపించారు. ముస్లింల మనోభావాలు దెబ్బతినకుండా ఉన్న చట్టాలను అమలు చేయాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## మున్సిపల్ ఛైర్మన్ తండ్రి భౌతిక కాయానికి నివాళులు

**రాయచోటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మున్సిపల్ ఛైర్మన్ షేక్ ఫయాజ్ బాషా తండ్రి షేక్ ఇలియాస్ బాషా తుది శ్వాసను విడిచారు. అన్నమయ్య జిల్లా వైసీపీ విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహ్మద్‌ఖాన్, వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, కౌన్సిలర్లు అన్నా సలీం, ఫయాజ్ అహ్మద్, సబీర్ అహ్మద్, జాకీర్ ఇతర కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహ్మాన్, వైకాపా నాయకులతో పాటు బేపారి జబీ బుల్లాఖాన్‌లు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అల్లాను ప్రార్థించారు.

## సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు

**చిట్వేలి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి, దేశానికి తీరని లోటని గ్రామ ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ల మణిలు అన్నారు. శుక్రవారం ఎంఈవో ప్రాంగణంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటఉంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యార్థి సంఘ నాయకుడిగా, విప్లవకారుడిగా, ఉద్యమ నేతగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏచూరి ఆదర్శమని వారు కొనియాడారు. ఏపీఎండీసీ పోరాట కమిటీ జేపీసీ కన్వీనర్ వెంకటేష్, సీఐటీయూ మండల కార్యదర్శి సుజాత, సుధామణి, గురవయ్య, వీఆర్ఏ డివిజన్ అధ్యక్షులు సుధాకర్, ఆటో యూనియన్ నాయకులు సిద్దు, మల్లి పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారికి పవిత్ర ప్రతిష్ట పూర్ణాహుతి

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో శుక్రవారం పవిత్ర ఉత్సవాల్లో భాగంగా ప్రధాన అర్చకులు పవిత్ర ప్రతిష్ట, పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మీ ఆధ్వర్యంలో యాగశాల చతుష్టానార్చనం, పవిత్ర ప్రతిష్ట పూర్ణాహుతి, స్నపన తిరుమంజనం కార్యక్రమాలు ప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకుడు రమేష్‌బాబు, వేద పారాయణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్, నగేష్, రవి, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## డీలర్ల సమావేశం

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం వ్యవసాయ కార్యాలయంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్ల సమావేశం మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డీలరు తప్పకుండా స్టాక్ రిజిస్టర్, బిల్‌బుక్ వేయాలని తెలిపారు. ఏమైనా వ్యత్యాసాలు గుర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. డీలర్ల సంఘ అధ్యక్షునిగా భరత్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా పంగా చంద్రశేఖర్, సెక్రటరీగా జగన్‌మోహన్‌రెడ్డి, కోశాధికారి వెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా నాగసుబ్బారెడ్డి ఏకగ్రీవంగా సభ్యులందరు ఎన్నుకోవడం జరిగింది. ఇక నుంచి ప్రతి ఆదివారం ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు షాపులు తెరిచి ఉండవాని ఈ విషయాన్ని రైతులు గమనించాలని తెలిపారు.

## టీఎన్ కుటుంబం కీర్తి ప్రతిష్టలు చారిత్రాత్మకం

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రంలో 1969లో తమ జన్మభూమి లోని ప్రతి ఒక్క నిరఉద్యోగి ఉపాధి పొందాలని టీఎన్ కుటుంబం తమ పితామహుడు టి.ఎన్.వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ఐటీఐ(నేటి ప్రభుత్వం ఐటీఐ) స్థాపించారు. నాటి నుంచి నేటి వరకు వేలాది మంది మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాలలో సైతం తంబళ్లపల్లె ఐటీఐ విద్యార్థులు ఉపాధి పొందుతున్నారని ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. టీఎన్ కుటుంబం ఉదాసీనత చేసిన దానధర్మాలు, త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజు, లైన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, అప్పిరెడ్డి, మిషన్ సిద్దారెడ్డి, ఐటీఐ అధ్యాపకులు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయండి

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలోని పంచాయతీల గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి నాగరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో అధికార యంత్రాంగం పాల్గొన్నారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలో స్వచ్ఛతీ సేవా, హౌసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులతో పాటు సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయపరచుకొని ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఈ సమీక్షలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏఈవో ఆనంద్‌కుమార్, ఈవోఆర్‌డీ దిలీప్‌కుమార్ నాయక్, పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైడే సందర్భంగా పారిశుద్ధ్య పనులు

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఈవోఆర్డీ దలీప్‌కుమార్ నాయక్‌ల ఆదేశాల మేరకు పలు గ్రామాల్లో కార్యదర్శి సోమశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది డ్రైడే సందర్భంగా పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించారు. గ్రామాల్లో మురికినీటి కాలువలు శుభ్రం, తాగునీటి వనరుల క్లోరినేషన్, బ్లీచింగ్ చల్లడం తదితర పారిశుద్ధ్య పనులతో పాటు పరిసరాలు శుభ్రత, తాగునీటిని కాచి వడపోసి తాగాలని దోమతెరలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ జిల్లా జట్టుకు సుండుపల్లె బాలికలు

**సుండుపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



ఉమ్మడి కడప జిల్లా అండర్-19 బాలికల జట్టుకు సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ముగ్గురు ఎంపికయ్యారు. శుక్రవారం కడప జిల్లా గండి గురుకుల పాఠశాలలో ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-19 విభాగంలో జిల్లా స్థాయి జట్ల ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుండుపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలలో ఎల్.పల్లవి, ఎం.జాహ్నవి, ఎస్.అహనలు సెలక్షన్ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. వీరిలో సుండుపల్లె ఉన్నత పాఠశాల బాలికలకు చోటు దక్కిందని వ్యాయామ ఉపాధ్యాయురాలు రాధారాణి తెలిపారు. తమ పాఠశాల బాలికలు జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు జయన్న, పీడీ రవీంద్రరాజు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## వంతాటిపల్లెలో ఉచిత పశువైద్యశిబిరం ఏర్పాటు

**సిద్దవటం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం వంతాటిపల్లె గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని 34 పశువులకు గర్భనిర్ధారణ, గర్భపోషక వ్యాధులకు పశువైద్య చికిత్సలు, 28 దూడలకు నట్టల నివారణ మందులు, ఇతర పశువైద్యం 129 పశువులకు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ పాడి పశువుల రైతులు వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా బర్రెలు కట్టే స్థలంలో నీరు నిల్వ లేకుండా చూడాలని దానివల్ల కాలి గిట్టలు పగిలే అవకాశం ఉందని చెరువులు, కుంటల వద్ద పశువులు అందులో దిగకుండా చూడాలని దాని ప్రభావం వల్ల జలగలు కుట్టే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పాడి రైతు పశువుల పట్ల జాగ్రత్త వహించాలని ముఖ్యంగా పాడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేందుకు మా సిబ్బంది సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయివేటు ఆసుపత్రులు, మెడికల్ ల్యాబ్‌లపై చర్యలు తీసుకోవాలి

**పీలేరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్తః**



స్థానికంగా కొన్ని ప్రయివేటు ఆసుపత్రులలో వైద్యశాఖ నిర్దేశించిన కనీస విద్యార్థులు లేని వ్యక్తులను నర్సులుగా నియమించుకుని వైద్యసేవలకు ఉపయోగిస్తున్నట్లు దష్టికి వచ్చిందని ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ, డీబీఎస్‌ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్‌లు తెలిపారు. వైద్యశాఖ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న ప్రయివేటు ఆసుపత్రులే మెడికల్ ల్యాబ్‌లపై చర్యలు తీసుకోవాలని ఏరియా ఆసుప్రతి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ద్వారా జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా అమత తేజ, భాను ప్రకాష్‌లు మాట్లాడుతూ వైద్యశాఖ నుంచి సరైన అనుమతులు లేని కొన్ని మెడికల్ ల్యాబడ్‌లు నడుస్తున్నట్లు తెలిపారు. వీటి వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదాలు కలిగిస్తాయన్నారు. పట్టణంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ యొక్క సమగ్రతను కొనసాగించడానికి తక్షణం జిల్లా వైద్యాధికారులు జోక్యం అవసరమని తెలియజేవారు. ప్రజల యొక్క ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను కాపాడేందుకు జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐఅన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్‌కుమార్ , హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మతి పార్టీకి దేశానికి తీరని లోటు

**పీలేరు, సెప్టెంబరు 13(ప్రభాతవార్త) ః**

స్థానిక పంచాయతీ ఆఫీసు ఎదురుగా సీఐటీయూ మండల అధ్యక్షులు పురుషోత్తం ఆధ్వర్యంలో శుక్రవారం సంతాప సభలో సీఐటీయూ నేతలు మాట్లాడుతూ సీతారం ఏచూరి మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. 1986లో ఆయన ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షుడిగా ఉండేవారు, 1985 డిసెంబరు మార్క్సిజాన్ని లోతుగా అధ్యయనం చేసిన కమ్యూనిస్టు నేత విప్లవ ఉద్యమ నిర్మాణానికి లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు విశేషంగా కషిచేసిన ధన్యజీవి, రాజ్యసభలో శ్రామిక ప్రజల వాణి వినిపించారు. ఆయన మతి సీపీఐ(యం) పార్టీకే కాకుండా మొత్తం కమ్యూనిస్టు వామపక్ష ఉద్యమానికి తీరని లోటు సీతారాం ఏచూరి మతికి ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సీపీఎం శ్రేణులకు సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంఒల ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, రాష్ట్ర అద్యక్షులు వెంకటరామయ్య ఆర్టీసీ బాబు, రెడ్డిహమాలి, నాగరాజ, ప్రజా సంఘం నాయకులు నారాయణ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ బాధ్యత అందరిదీ

**పులివెందుల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ః**



దోమల నియంత్రణ బాధ్యత అందరిదీ అని బాకరాపురం అర్బన్ పీహెచ్‌సీ వైద్యులు శాంతి కుమార్ అన్నారు. బాకరాపురం అర్బన్ పీహెచ్‌సీ పరిధిలోని ప్రశాంతినగర్, బాకరాపురం, జెండామానువీధి, తదితర ప్రాంతాల్లో ఫ్రైడే.. డ్రైడే సందర్భంగా దోమల నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారి చేసి, ఇంటింటి ఫీవర్ సర్వే, లార్వాసర్వే నిర్వహించారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే తప్పనిసరిగా ఫ్రైడే డ్రైడే పాటించాలని సూచించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు కల్పన, సోమేశ్వరి, సుబహాన్‌బి, ఆశా కార్యకర్త నాగమణి, సావిత్రి, హుసేన్‌బి, మాధవి పాల్గొన్నారు.

## క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలి

**వేంపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ః**



క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలని టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌బి రవికుమార్ ఆకాంక్షించారు. శుక్రవారం వేంపల్లెలోని జడ్పీ పాఠశాల వద్ద, రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పోటీ చేసేందుకు ఎంపికైన టెన్నికాయిట్ క్రీడాకారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ నెల 14 నుండి 16వరకు శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున ఆడి విజయం సొంతం చేసుకోవాలని కోరారు. క్రీడలతో మంచి గుర్తింపు, ప్రతిభ దాగి ఉందని, ప్రతి క్రీడాకారుడు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు వెళ్లాలని కోరారు. అప్పుడు అనుకున్న విజయాన్ని సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్టాలిన్ ఐజాక్, ఫిజికల్ డైరెక్టరు రాజశేఖర్, పీఈటీలు సుజాత, నారాయణస్వామి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి

**వేంపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ః**

ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో నూతనంగా నిర్మించిన ఉర్దూ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగులు, సర్టిఫికెట్లు పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులదే ప్రధానపాత్ర అన్నారు. కాబట్టి విద్యార్థులందరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముస్లిం మైనార్టిల చిరకాల కోరిక ఉర్దూ కళాశాల అని, ఎక్కడా లేని విధంగా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉర్దూ కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉర్దూ కళాశాలలో చేరిన విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. కళాశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉర్దూ కళాశాలలో ల్యాబ్ పరికరాల ఏర్పాటు కోసం జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే కలెక్టరు రూ.12లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నాణ్యత గల చదువును అధ్యాపకులు విద్యార్థులకు అందించాలని తెలిపారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఇంటర్ చదివే విద్యార్థులకు కూడా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులను కూటమి ప్రభుత్వం సరఫరా చేసినట్లు చెప్పారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులతో పాటు సర్టిఫికెట్లను ఎమ్మెల్సీ అందించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలను నాటి నీరుపోశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ ఛైర్మన్ జి.వి.రమణ, టీడీపీ సీనియర్ నాయకులు దేశం వెంకట సుబ్బారెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, నాగభూషణం, ఎంపీటీసీ రహంతుల్లా ఖాన్, అధ్యాపకులు భాస్కర్‌నాయక్, షరీఫ్, ఫైరోజ్‌ఖాన్, బాషా, బాబా, ఫకృద్దీన్, ఖలీలుల్లా, సలీం, ఇర్ఫాన్, షఫివుల్లా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్ సీజ్

**పీలేరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్తః**

పట్టణంలోని రైల్వేగేటు సమీపంలో ఉన్న నోబుల్ నర్సింగ్‌హోమ్ నందు శుక్రవారం లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ సెంటర్ ను సీజ్‌చేసినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ, తహశీల్దారు భీమేశ్వరరావు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నోబుల్ నర్సింగ్‌హోమ్ నందు అధికారులు తనిఖీచేశారు. నోబుల్ నర్సింగ్‌హోమ్ నందు లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడు స్కానింగ్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు గుర్తించి సీజ్‌చేసినట్లు తెలిపారు. గతంలోను స్కానింగ్ సెంటర్‌ను సీజ్‌చేయడం జరిగింది. తిరిగి ఇదే కేంద్రంలో యధావిధిగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందడంతో తనిఖీచేసి సీజ్ చేసినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా డెమో అధికారి దేవశిరోమణి, వీర్వోలు యర్రయ్య, కవిత, హెచ్‌ఈ ఉష తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొని వ్యక్తి మతి

**పీలేరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్తః**

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మతిచెందిన సంఘటన పీలేరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కదనం మేరకు వివరాలు తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం బోయపల్లెకు చెందిన మార్కండేయులు(54) తలపుల వైపు నుంచి తన ఊరికి వెళుతుండగా పీలేరు మండలం రాజులవారిపల్లె సమీపంలో విద్యుత్ స్తంభాలు తరలిస్తున్న పీలేరు వైపు వస్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈఘటనలో గొర్రెల మంద కోసం వచ్చిన మార్కండేయులు ప్రమాద స్థలంలో అక్కడికక్కడే మతిచెందాడు,. సమాచారం అందుకున్న పీలేరు ఎస్సై బాలకష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి , మతదేహాన్ని శవపరీక్ష కోసం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కోలహాలం నడుమ నిమజ్జనం

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



భక్తుల కోలహాలం నడుమ మండలంలోని నలంద నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ వద్ద లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బరాయుడు, ఎంపీటీసీ కోదండ శ్రీలత శంకర్ నాయుడులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక ప్రతిమను నిమజ్జానానికి తరలించారు. వినాయక ప్రతిమలను 7వ రోజు గ్రామస్తులు, వినాయక కమిటీ సభ్యులు గణనాధులను బాణాసంచా నడుమ, డిజె నృత్యాలు, కోలాటం తో యువత నిమజ్జనానికి తరలించారు. బ్యాండ్ మేళాలు, చెక్కభజన వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ వినాయక ప్రతిమలు ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బార్య, బిడ్డ కనిపించలేదంటూ పిర్యాదు

**వీరబల్లి, సెప్టంబర్13, ప్రభాతవవార్త :**

మండలంలోని తాటిగుంటపల్లె పంచాయితీ శికారుపాళెంకు చెందిన రాజ కుమార్ అతరి భార్య సలోమి, బిడ్డ కనిపించలేందటూ శుక్రవారం మండలంల్నొఇ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదు

**వీరబల్లి, సెప్టంబర్13, ప్రభాతవవార్త :**

మండలంలోని సానిపాయ గ్రామ పంచాయితీ లోని దూళ్ల హరిజనవాడ గ్రామంలో దూళ్ల సుబ్బమ్మ తనను అసభ్యంగా మాట్లాడాడని మరియు తనను కొట్టాడని మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది ఈ ఫిర్యాదులో ఆమె తాను బాత్రూం కోసం గుంత తీసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన దూళ్ల వెంకటేశ్ తనను అసభ్యంగా మాట్లాడడమే కాకుండా తనను కొట్టాడని ఆవె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాది ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నీటి సమస్య పరిష్కరించేందుకే పనులు ప్రారంభం

**వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ః**



కమలాపురం నియోజకవర్గ ప్రజల తాగు, సాగునీటి సమస్య పరిష్కరించేందుకే మండలంలోని అడవిచెర్లోపల్లె వద్ద గాలేరు-నగరి సుజల స్రవంతి కాలువ నుండి మొగమూరు వంక ద్వారా పాపఘ్ని నదిలోకి నీరు తెచ్చేందుకు పనులు ప్రారంభించినట్లు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిలు అన్నారు. ఇందుకు సంబంధించిన పనులను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలువ ద్వారా నీరు తీసుకురావడంతో నియోజకవర్గ ప్రజలకు తాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. వంకలు, చెరువులు నింపి రైతుల పంట పొలాలు పుష్కలంగా ఉండాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఇందుకు కృషిచేసిన ముఖ్య నారాచంద్రబాబునాయుడు, తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## తులసిరెడ్డికి ఘన సన్మానం

**వేంపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ః**



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ముఖ్య అధికార ప్రతినిధిగా నియమించబడినందుకు తులసిరెడ్డిని వేంపల్లె కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తులసిరెడ్డి నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తి చూపుతూ అనునిత్యం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారన్నారు. షర్మిళరెడ్డి నేతృత్వంలో తులసిరెడ్డి మార్గదర్శకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వెంకటేష్, నాగరాజు, వేమయ్య, అరుశేర్ల సుబ్బరాయుడు, రవి, మహబూబ్‌బాషా, మదార్, తదితరులు పాల్గొన్నారు.

## అన్న చేతిలో తమ్ముడు మృతి

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ః**

పులివెందుల మండలంలోని రాయలాపురం గ్రామానికి చెందిన సరితాల బాబాఫకృద్దీన్ (బుడ్డయ్య) (30) అనే వ్యక్తి మృతిచెందారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. బాబాఫకృద్దీన్ ఇంటి బయట శుక్రవారం మంచంపై పడుకుని ఉండగా అతని అన్న అయిన సరితాల బాబయ్య (ఎర్రోడు) రాళ్ల పగలగొట్టే సమ్మెట తీసుకుని గాయపరిచి పారిపోయినట్లు తెలిపారు. క్షతగాత్రుడిని పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారని పోలీసులు తెలిపారు. సరితాల బాబయ్య మానసికంగా కృంగిపోయి తన తమ్ముడు అయిన బాబాఫకృద్దీన్ ఎక్కడ తనను చంపుతాడో అనే అపోహలో ఉండేవాడన్నారు. ఈ క్రమంలో తరచూ గొడవ పడుతుండేవారని, ఇందులో భాగంగా గురువారం రాత్రి కూడా గొడవ పడినట్లు పోలీసులు తెలిపారు.


**పాస్‌పోర్టు పోయినది**

పోలి పుష్పలత, భర్త రమణయ్య, అడ్రస్ సి.ఎం.రాచపల్లి, (విలేజ్), చిట్వేలి (మండలం), అన్నమయ్య జిల్లా. ఏ.పి. ఇంటి నుండి జిరాక్స్ కొరకు చిట్వేలికి ప్రయాణిస్తుండగా నా కవరు అందులోని పాస్‌పోర్టు పోయినది. నెం.జి8129458, పోన్ నెం. 9505803783.



ఆర్.ఓ.సి.నెం.1394/E1/2020 తేది : 13.09.2024

**మదనపల్లె పురపాలక సంఘము**

**ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు**

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం. | Funds | Tender ID Nos | పనుల సంఖ్య | పని అంచనాల మొత్తము(ECV) |
|---|---|---|---|---|
| 1 | Gen.funds | 752773, 752779, 752783, 752790, 752791, 752795, 752799, 752811, 752815 | 9 | 59.92 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 13.09.2024 : 04.00 PM

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 28.09.2024 : 11.00 AM

బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేదీ : 28.09.2024 : 11:15 AM

**షరతులు :** ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కానీ, పూర్తిగా కానీ రద్దుపరుచుటకు/నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

**కమీషనరు**

**మదనపల్లె పురపాలక సంఘము**

## వరద బాధితులను ఆదుకోవడం మన బాధ్యత : ఎమ్మెల్యే

**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



విజయవాడలోని వరద బాధితులను ఆదుకోవడం మనందరి బాద్యత అంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం విజయవాడలోని వరద బాధిత ప్రాంతాలైన నందమూరినగర్, సింగ్‌నగర్, రాధానగర్, బాంబేకాలనీ, రాయనపాడు, రాజీవ్‌నగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో వరద బాధితులకు ఎమ్మెల్యే నిత్యవసర సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలోని ప్రజల నుంచి సేకరించిన సుమారు రూ.50లక్షల విలువ చేసే నిత్యవసర సరుకులను లారీల ద్వారా తరలించి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే విజయవాడలో వరదల వల్ల బాధితులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నగదుతో పాటు నిత్యవసర సరుకులను తీసుకువచ్చి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా బియ్యం, కందిపప్పు, వేరుశెనగ గింజలు, రవ్వ, నూనె, ఎర్రగడ్డలు, తెల్లగడ్డలు, గ్యాస్‌స్టౌలు, బట్టలు తదితర వాటిని బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, కౌన్సిలర్ గాంధీ, సంఘం శీనా, బాలుస్వామి, గణపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలు

**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



రూరల్ మండలంలోని సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరిగిన మండల స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలు శుక్రవారం ముగిశాయి. అండర్-14, 17 బాలబాలికల పోటీలు మండల స్కూల్‌గేమ్స్ కోఆర్డినేటర్ శివ శంకర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి స్కూల్‌గేమ్స్‌పోటీలకు అర్హత సాధించినట్లు ఆయనతెలిపారు. సిటిఎం జడ్పిహెచ్‌ఎస్‌కు అండర్-17, డిస్క్‌త్రోలో మొదటి స్థానం, వశిష్టస్కూల్ ద్వితీయ స్థానాలు వచ్చాయి. అండర్-17 బాలికల మొదటిస్థానంలో జడ్పిహెచ్‌ఎస్ సిటిఎం, ద్వితీయస్థానం వశిష్ట స్కూల్ వచ్చాయి. అండర్-14లో ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విజయం సాధించింది. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, నరేష్, దేవకమ్మ, సుధాకర్, జలజ, శరత్, అంజనప్ప, మహేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 15న షూటింగ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

అన్నమయ్యజిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక ఈనెల 15న జరగనున్నట్లు జిల్లా కార్యదర్శి గౌతమి ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ సమీపంలోని వశిష్ట సిబిఎస్‌ఈ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఈ ఎంపిక జరుగుతుందన్నారు. జిల్లా జూనియర్ షూటింగ్‌బాల్ బాలబాలికల జట్టుకు జరుగుతుందన్నారు. ఈ ఎంపికకు వచ్చే క్రీడాకారులు తమ వెంట ఆధార్, జనన ధృవీకరణ, రెండు ఫోటోలు తీసుకురావాలని కోరారు. 1-4-2005 తరువాత పుట్టినవారు అయి ఉండాలన్నారు. వివరాలకు 6281 881022 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఏచూరి మరణం తీరనిలోటు : సిపిఎం జిల్లా కార్యదర్శి

**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి మరణం తీరని లోటు అని అన్నమయ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డు వద్ద ఏచూరి సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సమస్యలపై అనర్గలంగా మాట్లాడే వ్యక్తి ఏచూరి సీతారామ్ అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలనికి, కార్మికులు, రైతాంగానికి అండగా సిపిఎం నిలబడేందుకు ఎంతో కృషి చేశారన్నారు. దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థి ఉద్యమదశలోనే ఏచూరి ఒక ఐకానిక్‌గా నిలాచారన్నారు. ఇందిరాగాంధీ సమయంలో విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్ళారన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్వర్, రెడ్డిప్రసాద్, ఏఐటియుసి నాయకులు క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన ఆప్కాస్ సిబ్బంది నిరసనలు

**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**




తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె ప్రభుత్వ సర్వజన భోదనా ఆసుపత్రిలో జీడిఏలు శుక్రవారం ఉదయం ఆసుపత్రి వద్ద ఆందోళన చేశారు. 11వ రోజు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి పట్టణకార్యదర్శి తిరుమల, ముబారక్, చంద్రా, మల్లికార్జున, సుబ్రమణ్యం, మాధవి, రేవతి, తులసి, ప్రభావతిలు మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఏడునెలలుగా కొందరికి, మరో కొందరికి 13నెలలుగా జీతాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి ఆప్కాస్ సిబ్బందికి పెండిగ్‌లోని జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండెక్టర్ సతీమణికి రూ.7లక్షలు చెక్కు పంపిణీ


**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



ఆర్టీసిలో కండెక్టర్‌గా పనిచేస్తూ మృతి చెందిన కండెక్టర్ ఎన్.నరసింహులు భార్యకు రూ.7లక్షల చెక్కును వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం ఆర్టీసి డిపో ప్రాంగణంలో ఆమెకు ఈడిఎల్‌ఐఎఫ్ చెక్కును అందజేశారు. అనంతరం ఆర్టీసి డిపో ప్రాంగణంలో గేట్ మీటింగ్ నిర్వహించి సిబ్బందిని అభినందించారు. ఉద్యోగులు అందరూ కలసికట్టుగా పనిచేసి ఆర్టీసిని లాభాల్లో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే రీజియన్ పరిదిలో ఆర్టీసి వన్‌డిపో అన్ని విధాల ప్రథమ స్థానంలో ఉందన్నారు.

## ట్రాఫిక్ సమస్యపై ఎస్ఐకు విన్నపం

**రామసముద్రం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన చెంబకూరు బస్టాండులో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని వీటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడ్ ఎస్ఐకి విన్నవించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వెంకటసుబ్బయ్యకు ట్రాఫిక్‌సమస్యకు విన్నవించారు. అంబేద్కర్ కూడలిలో నిలబడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు బస్సులు, టెంపోలు, సుమోలు, ఆటోలు ఎక్కడపడితే అక్కడ ఆపివేసి ప్రయాణీకులకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కారం చేయాలని ఎస్ఐను కోరారు.

## శోభాయమానంగా కోటవీధి గణేషుని నిమర్జనం

**రామసముద్రం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



రామసముద్రం మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండగ అయిన సందర్భంగా మండలంలోని కోటవీధి, గజ్జలవారిపల్లె పలు గ్రామాలన్లో శుక్రవారం అంగరంగ వైభవంగా బోజ్జగణపయ్యకు నిమజ్జనం జరిగింది. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. చెరువులో వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. వినాయక స్వామి కేరళ వాయిద్యాల మద్య గొప్ప ఊరేగింపు యువకులు మహిళలు, రంగులు చల్లుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలుజరగకుండా ఎస్ఐ గట్టిబందోబస్తు నిర్వహించారు. అనంతరం చెరువుల వద్దకు తీసుకెళ్లి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు.

## ఇంగ్లీష్‌పై శిక్షణా కార్యక్రమాలు

**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



స్థానిక శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో విల్-2 కెన్ ఇన్స్యూస్ట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ హైదరాబాద్ వారిచే ఈజీ ల్యాంగేజ్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. తెలాంగాణలనో 59వేల మంది టీచర్స్‌కు శిక్షణ ఇచ్చారు. ఈ సంస్థ డైరెక్టర్ రామేశ్వరం మాట్లాడుతూ తెలుగు తెలిసిన వారు ఎవరైనా తన మెథడానలజీచే ఇంగ్లీష్‌ను సులభంగా మాట్లాగలరని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రామాదేవిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయకుని నిమజ్జనంలో గొడవ

**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



వినాయకుడి నిమజ్జనం సందర్భంగా యువకుల మద్య జరిగిన గొడవ నో యువకుడి బలవన్మరణానికి కారణమైంది. ఈ విషాదకర ఘటనపై పోలీసుల కథనం మేరకు. మండలంలోని కోసువారిపల్లె పంచాయితీ, దిగువ ముత్రవారిపల్లెకు చెందిన ధనంజయ(19)ఈ నెల 10న వినాయకుని నిమజ్జనం జరుగుతుంటే వెళ్ళాడు. సహచరులు రంగుల చల్లడంతో గొడవ పడ్డాడు. దీంతో అతిన బట్టలు చిరిగిపోయాయి. దీంతో మనస్థాపంగా చెందిన యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. అతని ఆరోగ్యం కుదుటపడకపోవడంతో బెంగుళూరుకు తీసుకెళ్ళగా చికిత్సలు పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

## బండమీదపల్లెలో వృద్ధురాలిపై దాడి

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



వృద్ధురాలిపై దాడి జరిగిన ఘటన శుక్రవారం నిమ్మనపల్లె మండలంలో వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని అగ్రహారం గ్రామం, బండమీద హరిజనవాడకు చెందిన సుభద్ర(65) ఒంటరిగా ఉన్న ఇంట్లోనకి పక్కింటికి చెందిన సుధాకర్, నవీన్ దౌర్జన్యంగా ప్రవేశించారు. ఎవరూలేనిది చూసి తన ఇంట్లోకి ఎందుకు వచ్చారని నిలదీసింది. దీంతో ఆమెపై ఇద్దరు యువకులు విచక్షణా రహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. కుటుంబీకులు మదనపల్లెకు తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కురబలకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన సంఘటన కురబలకోట మండలంలో జరిగింది. ముదివేడు పోలీసులు కథనం మేరకు మదనపల్లె మండలం, సిటిఎం గ్రామం, చిలకవారిపల్లె రామయ్య కొడుకు శివమణి(22) అంగళ్ళులోని ఓ వెల్డింగ్‌షాపులో పనికి వెళ్ళాడు. అర్థరాత్రి వరకు పనిచేసి బైకులో అర్థరాత్రి ఇంటికి బయలుదేరాడు. స్కూటర్ మార్గమధ్యంలోని అంగళ్ళు సిటిఎం రోడ్డులో డెయిరీ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొని మృతి చెందాడు.

## ప్రత్యేక అలంకరణలో కోర్టులో గంగమ్మ

**మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



పట్టణంలోని కోర్టులో గంగమ్మ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు సుష్మిత్‌సాయి వేకువజామునే అమ్మవారిని సుప్రబాత సేవతో మేల్కొపి అభిషేకాలు నిర్వహించి తులసిమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారిని నైవేద్య రూపంలో పెట్టిన ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. శుక్రవారం కావడంతో ముఖ్యంగా మహిళలు అమ్మవారిని పెద్దఎత్తున దర్శించుకొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు


**కలికిరి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



కలికిరి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన జరగాల్సి ఉంది. ఈ సమావేశం ఇప్పటికే 2 సార్లు ఎంఎంటీసీలు హాజరుకాకపోవడంతో వాయిదా పడింది. అంతేకాకుండా మండలంలో 12 మంది వైసీపీ ఎంపీటీలు, ఒకరు తెదేపా ఎంపీటీసీ ఉన్నారు. కూటమి ప్రభుత్వం రాకముందే కలికిరి ఎంపీటీసీ రెడ్డివారి గాయత్రి వైసీపీకి గుడ్‌బై చెప్పి తెదేపాలోకి వెళ్లడం జరిగింది. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపొందడం జరిగింది. ఇటీవల వైసీపీకి చెందిన 5 మంది ఎంపీటీసీలు ఎమ్మెల్యే స్వగృహానికి వచ్చి మండల అభివృద్ధికి తామంతా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డికి మద్దతునిస్తామని ప్రకటించారు. దీంతో తెదేపాకు 8 మంది ఎంపీటీసీల మద్దతు లభించింది. వైసీపీకి 5 మంది ఎంపీటీసీలు ఉండడం వారిలో కూడా ఇద్దరు మాత్రమే శుక్రవారం సమావేశానికి హాజరుకావడం మరో ముగ్గురు గైర్హాజరు కావడంతో మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడడం జరిగింది. గతంలో రెండు సార్లు సమావేశం వాయిదా పడడం, మరో సారి సమావేశం జరుగుతుందా లేక ఘర్షణ వాతావరణం జరగఉతోందో అనే ఉత్కంఠతో కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి ముందస్తు చర్యల్లో భాగంగా ఎంపీటీసీ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన సర్వసభ్య సమావేశం పోలీసుల ప్రత్యేక చొరవతో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. ఈ బందోబస్తులో పీలేరు ఎస్సై బాలకృష్ణ, కలికిరి ఏఎస్సైలు మహబూబ్ బాషా, మధుసూదనాచారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఎం మాజీ ఎండి అత్తగారింట్లో సోదాలు

**రైల్వేకోడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఏపీఎండిసి మాజీ ఎండి వత్తలూరు వెంకటరెడ్డి అత్తగారింట్లో, రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న విషయం విచితమే. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి సమయం వరకు ఉన్న వెంకటరెడ్డి అత్తగారింట్లో క్షుణ్ణంగా పరిశీలన కార్యక్రమాన్ని చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఇటీవల మంగంపేట మైనింగ్ వ్యవహారంలో అవినీతి లీలలు ప్రదర్శించిన వెంకట రెడ్డి కి సంబంధించిన బంధువుల ఇండ్లలో సి పి సిఐడి అధికారులు తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పత్రాలను బ్యాంకు లాకర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సంబంధిత విషయాలు బయట వారికి ఎవరికీ తెలియకుండా అధికారులు పూర్తి వివరాలతో చియ్యవరం, ఓబులవారిపల్లె మండలం కొర్లకుంట ప్రాంతాలలో గురువారం రాత్రి అర్ధరాత్రి వరకు క్షుణ్నంగా పరిశీలించారు.

## మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా


**కలికిరి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 3వ సారి వాయిదా పడింది. మండలంలో 13 మంది ఎంపీటీసీలుండగా సమావేశం జరగడానికి 7 మంది ఎంపీటీసీలు హాజరు కావాల్సి ఉంది. కానీ ఇద్దరు మహల్ ఎంపీటీసీ సావిత్రమ్మ, ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. సమావేశం జరిగేందుకు కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశానికి తహసీల్దారు మహేశ్వరీభాయ్, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశం వాయిదా పడడం మూడో సారి.

## విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

**చిన్నమండెం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**



స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం జాతీయ సేవా పథకం 1,2 యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య(హెచ్‌బి) పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ పౌష్టిక ఆహార లోపాలు ఉంటే అనిమియా లాంటి న్యూనత వ్యాధులు వస్తాయని, రక్తహీనత ద్వారా నేటి విద్యార్థులు, యువత పలు అనారోగ్య పరీక్షలు తలెత్తుతాయని వివరించారు. ఎత్తుకు దగ్గ బరువు, పౌష్టిక ఆహారం, ఆకు కూరలు, పండ్లు మొదలగునవి సూచనలు పాటిస్తే అనిమియం వ్యాధిని సమూలంగా ఎదుర్కోవచ్చునని ఎన్ఎస్ఎస్ పిఒ నాగ నవీన్ కుమార్ సూచించారు. ఈ వైద్య పరీక్షలు వైద్య సిబ్బంది బేబి, నాగరాణి, భారతి, ల్యాబ్ అసిస్టెంట్ ద్వారా హెచ్‌బి పరీక్షలు నిర్వహించి అనిమియా బాధితులకు సరైన ఐరన్ మాత్రలు, టానిక్‌లు విద్యార్థులు అందించారు. ముందస్తు హిందీ దివస్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, ఇక్బాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఓ 115కు వ్యతిరేకంగా నూలివీడు పీహెచ్‌సీ ఎదుట నిరసన

**గాలివీడు, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):**



గత ప్రభుత్వం అమలు చేస్తున్న జీఓ నెంబర్ 115ను వెంటనే రద్దు చేయాలని స్టాఫ్ నర్సులు డిమాండ్ చేశారు. శుక్రవారం జీఓ 115కు వ్యతిరేకంగా నూలివీడు పీహెచ్‌సీ ఎదుట ఆరోగ్య సిబ్బందితో కలిసి నిరసన వ్యక్తం చేవారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏఎన్ఎంలకు జీఎన్ఎంలుగా శిక్షణ ఇచ్చి వీరిని ప్రభుత్వాసుపత్రులలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించారన్నారు. ఏఎన్ఎంలను స్టాఫ్ నర్సులుగా నియమిస్తే మాకు అన్యాయం జరుగుతుందన్నారు. అలాకాకుండా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేసిన తర్వాతే ఏఎన్ఎంలను స్టాఫ్ నర్సులుగా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు మల్లీశ్వరి, శారద, ఎంపీహెచ్ఓ శ్రీనివాసులురెడ్డి, సూపర్‌వైజర్ దేవేంద్రారెడ్డి, సీనియర్ సహాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిగల్లు కుడికాలువ నీరు నిలుపుదల

**గాలివీడు, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):**

వెలిగల్లు జలాశయంలో నీటినిల్వలు తగ్గిన దృష్ట్యా కుడికాలువ నీటిని నిలుపుదల చేస్తున్నట్లుగా వెలిగల్లు ప్రాజెక్టు డీఈఈ శిరీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు, రాయచోటి మండలాలకు విధిగా శుద్ధి చేసిన నీటిని తాగునీటి అవసరాల కోసం ఉపయోగించాల్సి ఉన్నందున కొంత నీటినిల్వలను ఉంచుతున్నట్లు తెలిపారు. తదుపరి నీటి నిల్వలు పెరిగిన అనంతరం వ్యవసాయ అవసరాలకు సాగునీటిని కాలువల ద్వారా అందించడం జరుగుతుందన్నారు.

## రూ.32 వేలు పలికిన చిలుకలూరిపేట వినాయకుడి లడ్డు

**గాలివీడు, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని చిలకలూరిపేట వినాయకుడి లడ్డు రూ.32 వేలకు ఆవులకుంట వెంకటరమణ వేలంపాటలో దక్కించుకున్నారు. వారం రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆ లంబోదరుణ్ణి పూజించిన గ్రామ ప్రజలు అనంతరం నిమజ్జనం మహోత్సవానికి కూడా బాణసంచా, డప్పులు వాయిద్యాల మధ్య అత్యంత వైభవోపేతంగా శోభాయాత్ర నిర్వహించారు. చివరి ఘట్టంగా స్వామి వారి లడ్డు ప్రసాదం, చెరుకులు, పట్టువస్త్రాలను వేలంపాటలో దక్కించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యే ప్రధాన ఆయుధం

**రైల్వేకోడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



కళాశాలలో చదువుకునే విద్యార్థులకు విద్యే ఒక ఆయుధంగా వాడుకోవచ్చని రైల్వేకోడూరు ఎస్సై నవీన్ అన్నారు. శుక్రవారం ఒక ప్రైవేటు కళ్యాణ మండపంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని వైభవంగా ప్రిన్సిపాల్ నారాయణ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వర్మ మాట్లాడుతూ ప్రతి యేటా తమ కాలేజీ నందు ఫ్రెషర్స్ డే నూతన విద్యార్థులకు స్వాగతం పలికే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో ఉన్నత మార్కులు సంపాదించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన శ్రీను, అధ్యాపక సిబ్బంది శరత్, ప్రభాకర్, కోటి, శ్రీ రాములు నాగమణి, రేవతి, మహేశ్వరి చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విశిష్ట అతిధులను ఘనంగా పూలమాలలతోనూ, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## టమాట సాగులో మెలుకవలపై కె వి కె నందు రైతులకు శిక్షణ



**మైదుకూరు రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు శిక్షణలో టమోటా లో మేలైన యాజమాన్య పద్దతుల గురించి కార్యక్రమాన్ని నిర్వహించారు. కెవికె ఒనిపెంట అధిపతి డాక్టర్ ఎం.బాలకృష్ణ, అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభించి టమోటాలో చేపట్టవలసిన వివిధ అంశాల గురించి ముఖ్యంగా సమగ్ర ఎరువుల యాజమాన్యము, కలుపు నివారణ, హుస్సేన్, శాస్త్రవేత్త ఉద్యాన విభాగము, టమోటా పంటలో ఆశించే చీడపీడలు, మరియు వాటి నివారణ మార్గాల గురించి సవివరంగా తెలిపారు. డాక్టర్ బి ఎస్ కాంతి శ్రీ శాస్త్రవేత్త గృహవిజ్ఞానము, టమోటా ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియజేశారు. అనంతరం రైతులు తమ సలహాలను గురించి శాస్త్రవేత్తలను ప్రశ్నించి వివరణ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల నరసింహారెడ్డి మరియు 50 మంది రైతులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## కిషోర్ భాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



కిషోర్ బాలికలు వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని ఆరోగ్య విస్తరణాధికారి దేవదానం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కస్తూరిభా గాంధీ విద్యాలయంలో బాలికలకు రక్త నమూనాలను పరిశీలించి హిమోగ్లోబిన్ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషోర్ బాలికలు సతుల్య ఆహారం తీసుకోవాలని రక్త శాతాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే, ఫ్రైడే గురించి బాలికలకు వివరించారు, పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటారని, ఈ వర్షాకాలంలో దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్గునియా, వంటి వ్యాదులు ప్రభల కుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కిటికీలకు ముస్సులు అమర్చాలని పాఠశాల సిబ్బందికి సూచించారు వ్యక్తిత పరిశుభ్రత పాటించడం వలన అంటు వ్యాదులు దూరమవుతాయన్నారు. సిహెచ్ఓ శివరంజీని ఆరోగ్య కార్యకర్త, అశావర్కర్లు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమానంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతన స్కేల్ని పొడిగించాలి

**చక్రాయపేట, సెప్టెంబర్ 13 ,ప్రభాతవార్త:**



సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున ఈ రోజు గండి షాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందిర్శంచిన గౌరవనీయులైన శాసన మండలి సభ్యులు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారిని కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులతో సమానంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీస వేతన స్కేల్ని అమలుచేయడం కోసం వారి దయతో కూడిన జోక్యం సిఫార్సును గౌరం ముఖ్యమంత్రి వర్యులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చేయమని అభ్యర్థించాము. వారు ఈ విషయంలో సానుకూలంగా స్పందించి మీ అభ్యర్థనను గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు తెలియజేస్తాను అని మాట ఇచ్చారు. కావున వారిని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కడప జిల్లా నాయకులు వేణు, నారాయణ, మదన్, వెంకటకృష్ణ, బ్రహ్మం పాల్గొన్నారు.

## పాఠశాల వాహణాలకు అనుమతులు తప్పనిసరి

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



ప్రైవేట్ పాఠశాలల వాహణాలకు తప్పనిసరిగా పర్మిట్ కలిగి ఉండాలి, అదేవిధంగా డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని యర్రగుంట్ల మండల విద్యాశాఖాధికారి శివప్రసాద్ తెలియజేశారు. యర్రగుంట్ల మండలంలో వాహణాలు కలిగిన ఉన్న ప్రైవేట్ పాఠశాలలను సంబంధించిన పర్మిట్‌లను పరిశీలించారు. అదేవిధంగా డ్రైవర్ల యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌లను కూడ పరిశీలించారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా వాహణం నడిపిన లేదా మద్యం సేవించి వాహణం నడిపినా, వాహణం యొక్క కండీషన్‌పై సరిఅయిన అవగాహణ లేకుండా వాహణం నడిపిన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. సదరు పాఠశాలపైన కూడ శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. విధ్యార్ధుల తల్లిదండ్రులకు మరియు ఆటో డ్రైవర్లకు పత్రికా ముఖముగా తెలియజేయునది ఏమనగా ఛార్జీలు తక్కువగా ఉన్నందున ఆటోలలో పరిమితికి మించి విధ్యార్ధులను ఎక్కించడం ప్రమాదం అని, ఆ విధంగా ఏ ఆటోలో అయిన పరిమితికి మించి విధ్యార్థులు ప్రయాణిస్తున్నట్లు మాకు కనబడిన వెంటనే ఫోటోలు తీసి ఆర్‌టిఓకు పంపడం జరుగుతుంది అన్నారు. సదరు ఆటో డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్స్ కూడ రద్దు చేసే అవకాశం కలదన్నారు.

## వినాయకుడి మండపం వద్ద ఘర్షణ

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలోని వేంపల్లి రోడ్డులో వినాయక ఉత్సవ కమిటీల మధ్య జరిగిన ఘర్షణ వాతావరణంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పాత కక్షలే ఈ ఘర్షణకు ప్రధాన కారణమని స్థానికులు తెలియజేశారు. వేంపల్లి రోడ్డులోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదురుగా వినాయక విగ్రహమును ఏర్పాటుచేశారు. అలాగే పుష్పగిరి మాన్యంలో వడ్డెర కాలనీలో మరో విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఈ రెండు విగ్రహాల ఉత్సవ కమిటీల మధ్య శుక్రవారం ఘర్షణ వాతావరనం చోటుచేసుకుంది. వడ్డెర కాలనీలో ఉన్న కమిటీకి చెందిన 12మంది వ్యక్తులు విద్యుత్ కార్యాలయం ఎదురుగా ఉన్న వినాయక విగ్రహ ఉత్సవ కమిటీకి చెందిన మధుసూధన్, రెడ్డి తులసిరామ్‌లపై విచక్షణ రహితంగా ఆ 12మంది దాడి చేశారు. ఈ దాడిలో మధుసూధన్, రెడ్డి తులసీ రామ్‌లకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విశయంపై పోలీసులు విచారణ చేపట్టారు.

## పాలేటి గంగమ్మ యాత్ర

**ముద్దనూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండలంలోని యాదవ సోదరులందరూ శుక్రవారం నాడు జమ్మలమడుగు రోడ్డులోని గంగమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలు, బొల్లావులతో పుర వీధుల వెంట నాలుగు రోడ్ల కూడలి వరకు ఊరేగింపుగా వెల్లి అక్కడి నుండి ప్రకాశం జిల్లాలోని ఎర్రగడ్డ పాటి గంగమ్మ దేవాలయం వద్ద 3రోజుల జాతరకు బయలుదేరి వెళ్లారు. మొదటి రోజు పొంగు పాలు, రెండవ రోజు గంగమ్మ కథ, మూడో రోజు గంగమ్మ యాటలు ఉంటాయని, ప్రజలందరూ పాడి పంటలు, పశుగ్రాసం, వర్షాలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టిబోయిన ఓబులేసు, గిరిబోయిన సీనయ్య, గౌతు కట్ల నారాయణ, దుగ్గబోయిన ఈశ్వరయ్య, రాచకుంట సత్యం, రాచకుంట బాలరాజు, చింతాటి రామసుబ్బయ్య, గిరిబోయిన పుల్లయ్య, చింతాటి సుధాకర్, రాచకుంట రాజా పంగ, సురేష్ మరియు యాదవ సోదరులు పాల్గొన్నారు.

## 17 నుండి స్వచ్ఛత హై సేవ

**చాపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

అక్టోబర్ రెండవ తేదిన గాంధీ జయంతి సంధర్భముగా స్వచ్ఛ భారత్ దివాస్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 17వ తేది నుండి అక్టోబర్ ఒకటో తేది వరకు స్వచ్ఛత హై సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా 22గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు, ప్లాంటేషన్, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ వంటి కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.

## ఎస్ఆర్ఐటిలో సైబర్ సెక్యూరిటీ ఉచిత శిక్షణ

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఐసిటి అకాడమి వారు అందిస్తున్న సైబర్ సెక్యూరిటి ఉచిత శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సంధర్భంగా ఐసిటీ అకాడమి ఇన్‌స్ట్రక్టర్ ఉమైర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఈ శిక్షణ పొందిన విధ్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు ప్రపంచవ్యాప్త కెరీర్ అవకాశాలు ఉంటాయని వివరించారు. ఈ శిక్షణ పొందిన విధ్యార్థులకు 75శాతం మంది విధ్యార్థులకు ఉపాధి కల్పిస్తామని హనీవెల్ కంపెనీ వారు ముందుకు వచ్చారని తెలిపారు. స్పాక్ కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటి అనేది డైనమిక్ మార్పులు చేసుకుంటున్న టెక్నాలజీతో మన డేటా, ఇన్‌ఫర్మేషన్‌ను సురక్షితం చేస్తుందని వివరించారు. శిక్షణ పొందిన విధ్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో ముందస్తు ఇంజనీర్స్ డే

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 15 మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ముందస్తు ఇంజనీర్స్ డే కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పులివెందుల వాటర్ రీసోర్స్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ హాజరై మాట్లాడుతూ ఒక వ్యక్తి జన్మదినాన్ని ఇంజనీర్స్ డేగా నిర్వహించుకోవడం గర్వించదగ్గ విశయమన్నారు. ఎక్కడైతే నీటి చుక్క ఉంటుందో అక్కడే నాగరికత ఉంటుందని తెలిపారు. విశ్వేశ్వరయ్య ఒక ఇంజనీర్‌గా సమాజానికి అందించినసేవలో కనీసం పది శాతం అయినా మనం చేయాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి సమయపాలన పాటిస్తూ చిత్తశుద్ధితో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ హెచ్ఓడి చిన్న సురేష్ బాబు మాట్లాడుతూ విధ్యార్థులు విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో వసంత('4సివిల్), యూనస్(2సివిల్), మొదటి, రెండవ బహుమతులు గెలుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓబీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తనకు కేటాయించిన భూమిని ఇప్పించండి

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



ప్రభుత్వం తనకు కేటాయించిన భూమిని అన్యాయంగా ఆక్రమించిన వారి నుండి రక్షించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు ఆర్.జయలక్ష్మి అధికారులకు మొర పెట్టుకున్నారు. శుక్రవారం ఆమె తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జమ్మలమడుగు మండలం, గండికోట కొట్టాలపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు తనకు కేటాయించిన 579 సర్వే నెంబర్ 5ఎకరాల 41సెంట్లు తన భూమిని ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 12సంవత్సరాల నుండి తాము సాగు చేసుకుంటున్నామని, అదే గ్రామానికి చెందిన వ్యక్తులు దౌర్జన్యంగా మా పొలాన్ని ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని దీనిపై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వివరించారు. ఈ విషయమై జమ్మలమడుగు ఆర్డీఓ, తహసీల్దార్‌కు, జమ్మలమడుగు అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, 2018 సంవత్సరంలో అప్పటి తహసీల్దార్ కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వేయర్ వచ్చి భూమిని పరిశీలించి తన భూమిని సబ్ డివిజన్ కింద ఏర్పాటుచేసి కేటాయించి ఉన్నప్పటికి, ఆ భూమి మేము సాగు చేసుకుంటున్నామని, నా భర్త అయిన రామకృష్ణ గత ఆరు నెలల నుండి అనారోగ్య కారణం వల్ల చికిత్స నిమిత్తం వ్యక్తులు తమ భూమిని కబ్జా చేసి కంది పంట సాగు చేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారన్నారు. దీనిపై అధికారులు మా సమస్యను గమనించి న్యాయం చేయాలని కోరారు.

## మాదకద్రవ్యాల నిర్మూళనపై విధ్యార్ధులకు అవగాహణ సదస్సు

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



గంజాయి మత్తు లాంటి మాదకద్రవ్యాల నిర్మూళనపై ఉమ్మడి కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో మరియు అమ్మా హెల్పింగ్ హ్యాండ్స్ (కువైట్) ఆధ్వర్యంలో రెండవ వార్డులోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విధ్యార్ధులకు అవగాహణ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిధులుగా ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ యనమల సిద్ధార్ధ్ యాదవ్, గవర్నమెంట్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నరసింహ, వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ యువత ఎక్కువగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, దాని వల్ల సమాజంలో అసాంఘీక కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తులో ఉన్న యువకులు ఇతరులతో అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేయడం వంటి ఘటనలు ఎక్కువగా జరగుతున్నాయని చెప్పారు. మాదకద్రవ్యాల సరఫరాదారులు మరియు వినియోగదారులు ఇద్దరు శిక్షార్హులని, ప్రభుత్వం నార్కోటిక్స్ చట్టాలు ఈ విశయంలో చాలా కఠినంగా అమలవుతున్నాయని తెలిపారు. మత్తు పదార్ధాలకు బానిసైన విధ్యార్ధులు, యువత చదువును నిర్లక్ష్యం చేస్తూ తమ భవిష్యత్తును చీకట్లో నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, మరియు వ్యక్తిత్వ వికాసంలో మార్పులు రావడం వల్ల వారీ జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, నైతిక విలువలు, మంచి పదవడికలను పెంపొందించుకోవాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. విధ్యార్ధులు తమ జీవితంలో ఉన్న లక్ష్యాలను సాధించడంలో మత్తు పదార్ధాలు పెద్ద అడ్డంకిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గీతా, శూలం శివప్రసాద్, కొండయ్య ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## వసంతపేటలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు పట్టణం వసంతపేటలో బాల వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వినాయకుడిని నిమజ్జనానికి సిద్ధం చేయగా భక్తులు భక్తి శ్రద్ధలతో ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వెండి బిల్ల వేలంపాటలో 16వేల రూపాయలకు పాలగిరి చరణ్ సాయి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు నాగేంద్ర, శ్రీకాంత్, చరణ్ సాయి పలువురు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన చెరుకూరి రవికుమార్

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో చెరుకూరి రవికుమార్ విజయవాడ సెక్రటేరియట్ చాంబర్‌లో నారాలోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలను తెలిపారు. అలాగే కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి విరించారు. అంతేగాక వరద బాధితులకు తనవంతు సహాయంగా రూ.5లక్షల చెక్కును అందజేశారు.

## నియోజకవర్గంలో నీటి సమస్యపై ఉద్యమిస్తాం

**బద్వేలు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, సాగునీటి సమస్యలపై ఉద్యమిస్తామని నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బసి విరమేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గత వైసీపీ హయాంలో అప్పటి నాయకులు కుంటలు, కాలువలు ఆక్రమించి కబ్జాలకు పాల్పడ్డారన్నారు. అలాగే అనేక ప్రభుత్వ స్థలాలను, భూములను ఇష్టమొచ్చిన విధంగా ఆక్రమించారని, తద్వారా నేడు నియోజకవర్గంలో వర్షాలు పడితే వర్షపు నీరు నిల్వ ఉండే దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఆక్రమణలతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఏదేమైనప్పటికీ ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమిత స్థలాలను తిరిగి ప్రభుతా ్వనికి చెందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, సురేంద్ర, వెంకటసుబ్బయ్య, తరుణ్, సుదర్శన్‌రెడ్డి, కేశవులు, సిసింద్రీ, వెంకటేశ్వర్లు, జన సైనికులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**



గత పది సంవత్సరాలుగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా విశిష్ట సేవలందించిన చాగలగొండు గురుమూర్తిని శుక్రవారం ఘనంగా సత ్కరించారు. గత 10 సంవత్సరాలుగా సేవలందించిన ఆయన తన వ్యక్తిగత కారణాలతో తప్పుకోవడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా పాలకొలను నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాద్దిమామయ్య, కోశాధికారిగా దస్తగిరి సాహెబ్, ఉపాధ్యక్షులుగా విజయభాస్కర్‌రెడ్డి, వీరాస్వామి, ఉపకార్యదర్శిగా వెంకట క్రిష్ణయ్య, సహాయ కోశాధికారిగా మహేశ్వర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## షరీఫ్ కుటుంబానికి రూ.50,000 ఆర్థిక సాయం

**చక్రాయపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

ఇటీవల గువ్వల చెరువు ఘాట్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన చక్రాయపేట నివాసి షేక్ షరీఫ్ కుటుంబానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి రూ.50,000/- లు ఆర్థిక సాయాన్ని అందజేశారు. శుక్రవారం చక్రాయపేటలోని షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.50,000/- నగుదును అందజేశారు. ఎవరు అధైర్యపడొద్దని ప్రభుత్వంతో మాట్లాడి అన్ని విధాల వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్సీ భరోసా ఇచ్చారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి. ఆర్ జె డి రవి, ఆర్ ఐ ఓ వెంకటసుబ్బయ్య, స్కూల్ గేమ్స్ ఆర్గనైజర్ సెక్రటరీ అండర్ స్పోర్ట్స్ సెక్రటరీ శారద, జిల్లా క్రీడా జూనియర్ కాలేజీస్ గేమ్స్ అండర్ స్పోర్ట్స్ విజయప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి ఎల్లారెడ్డి, చక్రాయపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ రంతు భాషా, ఎంఈఓ 2 రవికుమార్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ రామయ్య, వైస్ చైర్మన్, మాజీ స్టేట్ సీఈఓ రామచంద్రారెడ్డి, రిటైర్డ్ పిడి సుబ్బరాయుడు, ఆర్కే వ్యాలీ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే 'పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో ఎస్‌జిఎఫ్ స్టేట్ సెలెక్షన్స్ అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ స్పోర్ట్స్ ప్రారంభోత్సవంలో రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి నుండి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి వెళ్లేందుకు క్రీడాకారులక తన ప్రోత్సాహం ఉంటుందని అభినందించారు ప్లేయర్స్ కు ఎటువంటి సమస్యలు ఉన్నా తనదృష్టికి తీసుకు వస్తే వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రత్యేకంగా బాస్కెట్ బాల్ అండ్ త్రో బాల్ గేమ్స్‌ను ఎమ్మెల్సీ ప్రారంభించారు.



## వైసీపీ నాయకుల కుట్రలు బట్టబయలు

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

ప్రకాశం బ్యారేజీ కూల్చాలనే వైసీపీ నాయకులు కుట్ర చేశారని ఏపీ ఎన్డీఏ ముస్లిం జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్‌లు ఆరోపించారు. ప్రకాశం బ్యారేజీని ఏపీ ఎన్డీఏ ముస్లిం జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్ల యజమానులు వైసీపీ వారే అని తేలిందన్నారు. బోట్ల యజమానులు వైసీపీ వారే అని తేలిందన్నారు. బోట్ల యజమానులు ఉషాద్రి, కోమటిరెడ్డి రామ్మోహన్‌లపై చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు జల సమాధి చేయాలనే జగన్ కుట్రకు తెర తీశారని ఆరోపించారు. జగన్‌కు అత్యంత సన్నిహితులైన బాపట్ల మాజీ ఎంపీ నందిగామ సురేష్ అనుచరుడు కుక్కలగడ్డ ఉషాద్రి, వైసీపీ ఎమ్మెల్సీ తలసాని రఘురామ్ మేనల్లుడు కోమటిరెడ్డి రామ్మోహన్‌కు చెందిన బోట్లను ఇబ్రహీంపట్నం ఫెర్రి దగ్గర నుంచి రాత్రి సమయంలో వదిలి ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టే కుట్రను పోలీసులు తెరలేపారన్నారు.

## వరద నష్టాన్ని నివారించాలి



**జమ్మలమడుగు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

సీఎం చంద్రబాబునాయుడు విజయవాడలో జరిగిన వరద నష్టాన్ని నివారించడం కోసం కేంద్రం నుంచైనా నిధులు తేవచ్చని అలాగే ప్రత్యేక హోదాను ఉపయోగించి అప్పులు ఎక్కడి నుంచైనా తేవచ్చని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు అన్నారు. ఏపీలోని ఎస్‌హెచ్‌జీ గ్రూపుల నుంచి అమౌంట్‌ను వసూలు చేయమనడం చాలా దారుణమని పేర్కొన్నారు. వరద బాధితుల కోసం ఏపీలో ఉన్న ఎందరో మహానుభావులు మీకు వరద బాధితుల కోసం విరాళాలు ఇస్తున్నారు. ఈ అమౌంట్‌ను మీరు వరద బాధితుల కోసం చేస్తున్న మహిళా గ్రూపుల నుంచి ఎవరైనా ఏ గ్రూప్ అయినా ప్రేమతో ఇస్తే అటువంటి చందాలను స్వీకరించాలి కానీ మీకు అధికారం ఉందని, ముఖ్యంగా డ్వాక్రా గ్రూపులపై బలవంతపు వసూళ్లు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

## సీతారాం ఏచూరి మరణం పీడిత ప్రజలకు తీరని లోటు

**జమ్మలమడుగు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



లౌకిక ప్రజాస్వామిక ప్రత్యామ్నాయాన్ని నిలబెట్టడంలో తెలుగు సమాజం నుంచి జాతీయ స్థాయిలో బలమైన ముద్ర వేయడంలో మీకు మీరే సాటి అని ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్ ప్రతాప్ అన్నారు. స్థానిక మాస్టర్ పాయింట్‌లో ఏచూరికి ఘనంగా నివాళులు అర్పించారు. సీతారామ ఏచూరి విద్యార్థి దశ నుంచి సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదగడం అది తెలుగు వాడు గర్వించదగ్గ విషయమన్నారు. సీతారాం ఏచూరి పార్థివ దేహాన్ని విద్యార్థుల బోధన, రీసెర్చ్ కోసం ఉపయోగపడేలా ఎయిమ్స్ ఆసుపత్రికి ఆయన కుటుంబం అప్పగించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగాధర్, యాకోబు ప్రభావతి, వినోద్, దాసు, జయపాల్, రాజేష్, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

**రామాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



మండలంలోని చిట్లూరు గ్రామం చెరువు ముందర పల్లిలో గత కొంత కాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్థులు ఇబ్బంది పడుతుండడంతో గ్రామస్థులు విషయాన్ని రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించి మంత్రి ప్రత్యేక నిధులతో ఆ గ్రామానికి కొత్తగా పైప్‌లైను వేయించారని గ్రామస్థులు చిన్న కృష్ణారెడ్డికి సూచించగా వెంటనే స్పందించి పైప్‌లైన్ వేశారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మిప్రసాద్‌రెడ్డి గత సోమవారం ఆయన రామాపురం పర్యటనలో భాగంగా ఆయన దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి చెన్న కృష్ణారెడ్డి కొత్త పైపులైన్లు ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## నియోజకవర్గస్థాయికి ఎంపికైన క్రీడాకారులు



**రామాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో 12, 13 తేదీల్లో నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్-14, 17 కేటగిరీలలో బాలుర మరియు బాలికలకు కబడ్డీ, వాలీబాల్‌లో పోటీలు నిర్వహించడం జరిగిందని వీరిలో నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడలను ఎంపిక చేశామని జడ్పీహైస్కూలు ప్రధానోపాధ్యాయులు సుజాత, పీడీ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్-17 వాలీబాల్ నందు డా.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు విజేతలుగా, కొండవాండ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రన్నర్లుగా నిలిచారు. అండర్-14లో నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) విద్యార్థులు విన్నర్‌గా, నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) విద్యార్థులు రన్నర్‌గా నిలిచారు. కబడ్డీలో అండర్-14 మరియు 17 బాలికల కేటగిరిలో కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులు విన్నర్‌గా నిలిచారు. కబడ్డీ అండర్-14, 17 బాలుర విభాగంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు విన్నర్‌గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, మహ్మద్ హిలాల్, పీడీలు నరేంద్రకుమార్‌రెడ్డి, రెడ్డయ్య, ఆంజనేయులు, జాహిద్ అలీ, కోచ్, మణికంఠ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా సిద్దవటం మండల టీడీపీ నేతలు

**సిద్దవటం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సిద్దవటం మండల తెదేపా తరుపున శుక్రవారం వరద బాధితులకు రూ.4.43లక్షలు చెక్కును అందించడం జరిగిందని మండల తెదేపా అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బీభత్సంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి మా రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతూ వారికి న్యాయం చేసే విధంగా అన్ని విధాలుగా సహకరిస్తున్నారని అందులో భాగంగా సిద్దవటం మండల తెదేపా తరుపున తమ వంతు సహాయ కార్యక్రమం చేశామని వైకాపా నేతలు నీతులు శ్రీరంగనీతులు చెప్పకుండా వారిని ఆదుకోవాలని హితవు పలికారు. ఏది పడితే అది రాజకీయం చేయడం సబబు కాదని పార్టీలకు అతీతంగా ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, యువనేత రాఘవేంద్ర, నిత్యపూజస్వామి మాజీ ఛైర్మన్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

**సిద్దవటం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విద్యశ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని నేకనాపురం అంగన్‌వాడీ మండలంలోని నేకనాపురం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకామాస మాసోత్సవాలను నిర్వహించారు. గర్భవతులు, బాలింతలకు, శ్రీమంతాలు, 7వ నెల బిడ్డకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతులు 3వ నెల నుంచే పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. గర్భవతులు, బాలింతలు, అంగన్‌వాడీ కేంద్రాలు అందించే పౌష్టికాహారంతో కూడిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకొని భుజించాలన్నారు. సరైన ఆహారం తీసుకోవడం వల్లే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కుర్షిద్ బేగం, ఆశా వర్కర్ శకుంతల, అంగన్‌వాడీ కార్యకర్త సీతాలక్షుమ్మ పాల్గొన్నారు.